క్లుప్తంగా

పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలి



అక్షరాభ్యాసం చేయిస్తున్న అధికారులు

రామగుండం: తల్లిదండ్రులు తమ పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించి వారి సేవలను వినియోగించుకోవాలని జిల్లా సంక్షేమశాఖ అధికారి, మండల పరిషత్ ప్రత్యేకాధికారి ఎండీ.రాఫ్‌ఖాన్ కోరారు. అంతర్గాం మండల పరిధిలోని ముర్మూర్ గ్రామ ఆదర్శ అంగన్‌వాడీ కేంద్రాన్ని శుక్రవారం సందర్శించి మాట్లాడారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన అక్షరాభ్యాసం, సామూహిక సీమంతం, చిన్నారులకు అన్నప్రాసన వేడుకల్లో పాల్గొన్నారు. ఎంపీడీవో ఎంఎ.అలీం, సీడీపీవో గండ్ల స్వరూపరాణి, మండల సూపర్‌వైజర్ అంజలి, అంగన్‌వాడీ టీచర్ పెండ్యాల విమల పాల్గొన్నారు.

బీఎంఎస్ మహాసభలను విజయవంతం చేయండి

రామగిరి: శ్రీరాంపూర్‌లో ఈ నెల14న నిర్వహించనున్న బీఎంఎస్ 28వ ద్వైవార్షిక మహాసభలను విజయవంతం చేయాలని బీఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య కోరారు. ఏపీఏ గనిలో నిర్వహించిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. సింగరేణి సంస్థలో నూతన బొగ్గు గనుల ఏర్పాటు, ఆదాయ పన్ను రీయింబర్స్‌మెంట్, సొంతింటి పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణి సంస్థకు రావాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని, కార్మికుల సంక్షేమం బీఎంఎస్‌తోనే సాధ్యమన్నారు. ఆర్జీ–3 డివిజన్ ఉపాధ్యక్షుడు ఆర్కాల ప్రసాద్‌గౌడ్, నాయకులు రౌతు రమేశ్, వై.సారంగపాణి, మాదాసి రవీందర్, కృష్ణ, మహేశ్ పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

జ్యోతినగర్: రామగుండం ఎన్టీపీసీలో ఐటీఐ (కంప్యూటర్ ఆపరేటర్ అండ్ ప్రోగ్రామింగ్ అసిస్టెంట్ ట్రేడ్)లో 15 మంది అభ్యర్థుల అప్రెంటిషిప్ శిక్షణ నిమిత్తం అర్హుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. 2021 సంవత్సరం లేదా ఆ తర్వాత ఏడాదిలో ఐటీఐ ఉత్తీర్ణత పొందిన పెద్దపల్లి జిల్లాకు చెందిన అభ్యర్థులు మాత్రమే అర్హులు. అభ్యర్థులు ఏప్రిల్ 1, 2024 నాటికి 18 నుంచి 24 ఏళ్ల మధ్య ఉండాలి. ఎంపిక సమయంలో రిజర్వేషన్ మార్గదర్శకాలు అనుసరించబడతాయి. అభ్యర్థులు తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలి. ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసిన కాపీలతో పాటు బయోడేటా అప్లికేషన్, విద్యార్హతల ధ్రువపత్రాలను ఎన్టీపీసీ రామగుండం, ఎంప్లాయీ డెవలప్‌మెంట్ సెంటర్‌లోని డ్రాప్ బాక్స్‌లో వేయాలి. ఇదివరకు అప్రెంటిస్‌షిప్ శిక్షణ పొందిన, ప్రస్తుతం ఏదైనా సంస్థలో శిక్షణ పొందుతున్నవారు అనర్హులు. 22లోగా దరఖాస్తులు సమర్పించాలి.

బదిలీ టీచర్లకు సన్మానం

జూలపల్లి: మండలంలోని కుమ్మరికుంట ప్రాథమిక పాఠశాలలో కొన్నేళ్లుగా పని చేస్తున్న ఉపాధ్యాయులు నరేశ్, స్రవంతి, రాజ్‌కుమార్ బదిలీ అయ్యారు. ఈ మేరకు తోటి ఉపాధ్యాయులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. హెచ్‌ఎం అనంతరెడ్డి, టీచర్లు ఉన్నారు.

పారిశుధ్య పనుల పరిశీలన

జూలపల్లి: గ్రామాల్లో సీజనల్ వ్యాధులు రాకుండా పారిశుధ్య పనులు నిర్వహించాలని మండల ప్రత్యేకాధికారి రామస్వామి సూచించారు. మండలంలోని చీమలపేటలో స్వచ్ఛ శుక్రవారంలో భాగంగా గ్రామంలో పర్యటించి పారిశుధ్యం, తాగునీరు, డ్రైనేజీలను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఎంపీడీవో పద్మజ, కార్యదర్శి సంధ్య, ఏఎన్‌ఎం అరుణ ఉన్నారు.

డ్రగ్స్‌కు అలవాటు పడొద్దు

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీ స్పందన మోడల్ స్కూల్‌లో శుక్రవారం గోదావరిఖని టూటౌన్ పోలీసులు సైబర్ నేరాల నియంత్రణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల వినియోగంతో కలిగే దుష్ఫలితాలను విద్యార్థులకు వివరించారు. తల్లిదండ్రులు పిల్లలను గమనించాలని సూచించారు. టూటౌన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

‘మాస్’ ఆధ్వర్యంలో రిలే దీక్ష

పెద్దపల్లిరూరల్: ఇటీవల అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రచార వాహనం ఢీకొన్న ఘటనలో పెద్దపల్లి మండలం తుర్కలమద్దికుంటకు చెందిన అంజమ్మకు పరిహారం ఇవ్వాలంటూ మాస్ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షుడు బొంకూరి కైలాసం కోరారు. బస్టాండ్ సమీపంలో శుక్రవారం రిలే దీక్ష చేశారు. మాస్ నాయకులు మల్లేశ్, అమర్, సునీల్, చంద్రయ్య, ఆనంద్, కరుణాకర్ ఉన్నారు.

ఆలయంలో రుద్రాభిషేకం

రామగుండం: అబాది రామగుండంలోని శ్రీఓంకారేశ్వరాయలంలో ప్రతి ఏటా ఆషాఢ మాసంలో 11రోజులు లగున్యాస రుద్రాభిషేకం నిర్వహించడం ఆనవాయితీ. ఇందులో భాగంగానే శుక్రవారం రుద్రాభిషేకం నిర్వహించారు.

ప్రభుత్వ పథకాలను వినియోగించుకోండి

- జిల్లా అదనపు కలెక్టర్ అరుణశ్రీ



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ అరుణశ్రీ

కోల్‌సిటీ: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రతీ మహిళ సద్వినియోగం చేసుకోవాలని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ అన్నారు. రామగుండం నగరపాలక సంస్థ కార్యాలయంలో శుక్రవారం జిల్లా మహిళా సాధికారిత కేంద్రం ఆధ్వర్యంలో, పారిశుధ్య మహిళా కార్మికులు, అంగన్వాడీ టీచర్లకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన వందరోజుల ఆక్టివిటీస్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు కల్పిస్తున్న పథకాలు, వాటిని పొందాల్సిన పద్ధతులను వివరించారు. బేటీ బచావో, బేటీ పడావో పథకం ద్వారా ఆడపిల్లల భద్రత, సంరక్షణపై అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితుల్లో మహిళా హెల్ప్‌లైన్ నంబర్ 181, చైల్డ్ కేర్ కోసం 1098కు కాల్ చేయాలని సూచించారు. మహిళలు వేధింపులకు గురైతే 63039 23700 నంబర్‌కు ఫోన్ చేసి షీ టీమ్స్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు. జిల్లా మహిళా సాధికారిత కేంద్రం కోఆర్డినేటర్ దయా అరుణ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించేందుకు ఈ సదస్సు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. డిస్ట్రిక్ వెల్ఫేర్ ఆఫీసర్ రౌఫ్ ఖాన్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శ్రీకాంత్, షీ టీమ్ ఎస్సై రాజేంద్రప్రసాద్, డిస్ట్రిక్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఎం.శ్రీనివాస్, సీడీపీవో స్వరూపరాణి, జెండర్ స్పెషలిస్ట్ సీహెచ్.స్వప్న, ఫైనాన్స్ లిటరసీ ఎస్.సంధ్యారాణి , అంగన్వాడీ టీచర్స్ పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

మంథని: మున్సిపాలిటీలో పలు అభివృద్ధి పనులను జిల్లా అదనపు కలెక్టర్ అరుణశ్రీ శుక్రవారం పరిశీలించారు. మున్సిపల్ పరిధిలోని ఒకటో వార్డులో పారిశుధ్య నిర్వహణను పరిశీలించి సూచనలు చేశారు. డంపింగ్ యార్డును మట్టితో చదును చేసి వ్యర్థాలను ప్రత్యేకంగా డంప్ చేయాలని ఆదేశించారు. డంపింగ్ యార్డు కోసం ప్రతిపాదించిన మండలంలోని ఎక్లాస్‌పూర్, రచ్చపల్లి ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. చైర్‌పర్సన్ పెండ్రు రమ, వైస్ చైర్మన్ బానయ్య, కమిషనర్ మల్లికార్జున్ ఉన్నారు.

సీజనల్ వ్యాధులు రాకుండా చర్యలు చేపట్టాలి

పెద్దపల్లిరూరల్: వానాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులను దరిచేరకుండా అవసరమైన జాగ్రత్తలు పాటించాలని ఆర్డీవో, మండల ప్రత్యేకాధికారి గంగయ్య అన్నారు. పెద్దపల్లి మండలంలోని బొంపల్లి, గౌరెడ్డిపేట గ్రామాల్లో శుక్రవారం పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి పరిశుభ్రత గురించి వివరించారు.

గ్రామాల్లో తనిఖీ..

రామగిరి: సీజనల్ వ్యాధులు రాకుండా చర్యలు చేపట్టాలని పెద్దపల్లి జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత ఆదేశించారు. మండలంలోని రాజాపూర్, నాగెపల్లి గ్రామాల్లో తనిఖీలు నిర్వహించారు. ఎంపీడీవో బి.శైలజారాణి, ఎంపీవో సమ్మిరెడ్డి పాల్గొన్నారు. మండలంలోని రత్నాపూర్‌లో మంథని ఇన్‌చార్జి డీఎల్‌పీవో వేణుగోపాల్ పర్యటించారు.

ప్రజలను అప్రమత్తం చేయాలి

ముత్తారం: ముత్తారంలో డీఆర్‌డీఏ పీడీ, మండల స్పెషల్ ఆఫీసర్ రవీందర్ శుక్రవారం పర్యటించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో ఆరోగ్య, పంచాయతీ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో లలిత, ఎంపీవో వేణుమాధవ్, పీఆర్ ఏఈ వరలక్ష్మి ఉన్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ 39వ డివిజన్ ప్రగతినగర్‌లో శుక్రవారం ఫ్రైడే డ్రైడే నిర్వహించారు. కార్పొరేషన్ హెల్త్ అసిస్టెంట్ కిరణ్‌కుమార్, శానిటరీ సూపర్‌వైజర్ ఆడెపు శ్రీనివాస్, బస్తీ దవాఖాన మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సరళి, తిరుపతి, విమల, పద్మ, స్వప్న, శైలజ పాల్గొన్నారు.

సుల్తానాబాద్‌లో..



పెద్దపల్లిరూరల్: అవగాహన కల్పిస్తున్న ఆర్డీవో

సుల్తానాబాద్: సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ చైర్‌పర్సన్ గాజుల లక్ష్మి, కమిషనర్ వేణుమాధవ్ కోరారు. పట్టణంలోని పలు కాలనీల్లో డ్రైడే ఫ్రైడే సందర్భంగా శుక్రవారం పలు గృహాల్లో నిల్వ నీటిని తొలగించారు. వైస్ చైర్మన్ బిరుదు సమత, స్థానిక కౌన్సిలర్లు, వార్డ్ ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎలిగేడు మండలంలో..

ఎలిగేడు: మండలంలోని అన్ని గ్రామాల్లో ఆరోగ్య సిబ్బంది, అంగన్‌వాడీ, పంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలో డ్రైడే ఫ్రైడేలో నిర్వహించారు. రాములపల్లిలో మెడికల్ ఆఫీసర్ నిస్సీక్రిస్టీనా ఆధ్వర్యంలో ఫీవర్ సర్వే చేశారు.

జాగ్రత్తలు తీసుకోండి

యైటింక్లయిన్‌కాలనీ: వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని రామగిరి స్పెషల్ ఆఫీసర్ ఆశలత సూచించారు. మండలంలోని సుందిళ్ల గ్రామ పంచాయతీ పరిధిలో గతంలో డెంగీ బారిన పడిన కుటుంబాల ఇంటి వద్దకు శుక్రవారం వెళ్లి



రామగిరి: డ్రైనేజీ పరిశీలిస్తున్న డీపీవో ఆశాలత

పరిసరాలను పరిశీలించారు.

స్వచ్ఛ శుక్రవారం

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీ 18వ డివిజన్ అల్లూరు గ్రామంలో శుక్రవారం డివిజన్ కార్పొరేటర్ ఆధ్వర్యంలో స్వచ్ఛ శుక్రవారం నిర్వహించారు. కార్పొరేటర్ అంజలీదేవి, శానిటరీ సూపర్‌వైజర్ అడప సోమేశ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

నర్రాశాలపల్లెలో స్వచ్ఛ శుక్రవారం

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం ఐదో డివిజన్ నర్రాశాలపల్లెలో స్వచ్ఛ శుక్రవారం కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ సీహెచ్ రజిత ఇంటింటా తిరుగుతూ స్వచ్ఛతపై అవగాహన కల్పించారు.

పరిశుభ్రత పాటిస్తేనే ఆరోగ్యం

కాల్వశ్రీరాంపూర్: మండలంలో డ్రైడే సందర్భంగా శుక్రవారం గ్రామాల్లో ఎంపీడీవో రామ్మోహనాచారి, ఎంపీవో గోవర్ధన్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మహేందర్ పారిశుధ్య పనులు పర్యవేక్షించారు. పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.

కణితి తొలగించిన సింగరేణి వైద్యులు

గోదావరిఖని: క్లిష్టమైన ఆపరేషన్‌ను విజయవంతంగా పూర్తి చేసి శభాష్ అనిపించుకున్నారు సింగరేణి వైద్యులు. ఏఎల్‌పీ గనిలో పనిచేస్తున్న సింగరేణి ఉద్యోగి కూతురు(13) నాలుగురోజులుగా తీవ్ర కడుపునొప్పితో బాధపడుతోంది. కుటుంబ సభ్యులు సింగరేణి ఆసుపత్రిని ఆశ్రయించారు. అండాశయంలో కణితి ఉన్నట్లు వైద్యులు స్కానింగ్ ద్వారా గుర్తించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్‌రాజ్ పర్యవేక్షణలో వైద్యుల బృందం కణితిని



ఆపరేషన్ చేసిన సింగరేణి వైద్యబృందం

తొలగించారు. సర్జరీ చేసిన డాక్టర్లు మద్దిలేటి, లక్ష్మి సింధూరి, వినోద్, వరలక్ష్మి, రాములు, సతీశ్ బృందాన్ని సింగరేణి కుటుంబ సభ్యులు అభినందించారు.

భూసేకరణ వేగవంతం చేయాలి



మాట్లాడుతున్న అడిషనల్ కలెక్టర్ శ్యాంప్రసాద్‌లాల్

పెద్దపల్లిరూరల్: ఎన్టీపీసీ భూసేకరణ ప్రక్రియ పూర్తి చేసేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అడిషనల్ కలెక్టర్ శ్యాం ప్రసాద్‌లాల్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో శుక్రవారం పలు మండలాల తహసీల్దార్లు, అధికారులతోపాటు ఎన్టీపీసీ అధికారులతో ఆయన సమావేశమయ్యారు. ఎన్టీపీసీ భూముల మ్యుటేషన్ ప్రక్రియపై దృష్టి సారించాలని అంతర్గాం, రామగుండం, పాలకుర్తి, కమాన్‌పూర్ మండలాల తహసీల్దార్లను ఆదేశించారు. అనంతరం ఎన్టీపీసీ అధికారులతో ప్రత్యేకంగా సమావేశమై పలు సూచనలు చేశారు.

యువత ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి

పెద్దపల్లిరూరల్: యువత తమ భవిష్యత్‌ను తీర్చిదిద్దేందుకు ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని వాటి సాధనకు పాటుపడాలని ఎక్సైజ్ ఎస్సై సరిత అన్నారు. మత్తుపదార్థాలకు బానిసలైతే భవిష్యత్తు అంధకారం అవుతుందన్నారు. పెద్దపల్లిలోని ట్రినిటి ఇంజనీరింగ్ కాలేజీలో శుక్రవారం డ్రగ్స్, గంజాయితో కలిగే అనర్థాలపై అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. కళాశాల అకడమిక్ డైరెక్టర్ అశోక్‌కుమార్, ప్రిన్సిపాల్ మణిగణేశన్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ రాజేందర్ పాల్గొన్నారు.

ఇన్‌చార్జి ఏజీపీగా వెంకట్రామిరెడ్డి

మంథని: మంథని సీనియర్, జూనియర్ సివిల్ జడ్జి కోర్టులకు ఇన్‌చార్జి ఏజీపీగా కట్కూరి వెంకట్రామిరెడ్డిని నియమిస్తూ శుక్రవారం కలెక్టర్ కోయ శ్రీహర్ష ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు, మంథని బార్ అసోసియేషన్‌కు, కమిటీకి వెంకట్రామిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

సంక్షిప్త వార్తలు

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

పాలకుర్తి: పాలకుర్తి మండలం బసంత్‌నగర్ విమానాశ్రయం వద్ద అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను శుక్రవారం రెవెన్యూ అధికారులు పట్టుకున్నారు. పెద్దపల్లి మండలం రాగినేడు గ్రామ చెరువు కట్ట మీదుగా కురుమపల్లి గ్రామం నుంచి బసంత్‌నగర్‌కు కొంతకాలంగా ట్రాక్టర్ల ద్వారా అక్రమంగా ఇసుక తరలిస్తున్నారు. విశ్వసనీయవర్గాల సమాచారం మేరకు ఆర్ఐ.ఇంతియాజ్ సిబ్బందితో కలిసి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న బసంత్‌నగర్‌కు చెందిన సార్ల ప్రసాద్ ట్రాక్టర్‌ను పట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. పాలకుర్తి మండలంలో ఎవరైనా అక్రమంగా ఇసుక రవాణాకు పాల్పడితే సంబంధిత సమాచారాన్ని 90148 96496 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం అందించాలని మండల తహసీల్దార్ జ్యోతి తెలిపారు.

తాటిచెట్టుపై నుంచి పడి గీత కార్మికుడికి గాయాలు

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని వెన్నంపల్లిలో శుక్రవారం ప్రమాదవశాత్తు తాటిచెట్టుపై నుంచి పడి ఆరెల్లి సదానందం అనే గీత కార్మికుడు గాయాలపాలైనట్లు గ్రామస్తులు తెలిపారు. కాళ్లు చేతులకు గాయాలు కాగా కుటుంబ సభ్యులు చికిత్స కోసం బాధితుడిని కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు.

కరెంట్ షాక్‌తో రెండు మేకలు మృతి

రామగిరి: మండలంలోని కల్వచర్ల గ్రామ శివారులోని ట్రాన్స్‌ఫార్మర్ వద్ద శుక్రవారం రెండు మేకలు మృతి చెందాయి. గ్రామంలోని సురేశ్‌కు చెందిన మేకలు కల్వచర్ల గ్రామ శివారులోని చీమల చెరువు దగ్గర 25 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ (ఎస్.ఎస్.96) వద్ద మేత మేస్తుండగా అక్కడ ఉన్న విద్యుత్ తీగలు తాకడంతో రెండు మేకలు మృతి చెందాయి. వీటి విలువ సుమారు రూ.24వేలు ఉంటుందని బాధితుడు తెలిపారు. విద్యుత్ సిబ్బందికి సమాచారం అందించగా సంబంధిత అధికారులు పరిశీలించి ఉన్నతాధికారులకు సమాచారం అందించారు.

సామాజిక అంశాలపై అవగాహన

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని లింగాపూర్ మోడల్ (ఆదర్శ) విద్యాలయంలోని బాలికలకు శుక్రవారం అంతర్గాం పోలీసులు సామాజిక అంశాలపై అవగాహన కల్పించారు.

గోరింటాకు మహోత్సవం

మంథని: ఆషాఢ మాసం సందర్భంగా మంథనిలోని కాకతీయ పాఠశాలలో గోరింటాకు మహోత్సవం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పెండ్రు రమాదేవి హాజరై గోరింటాకు విశిష్టతను వివరించారు. వైస్‌చైర్మన్ సీపతి బానయ్య, మున్సిపల్ కౌన్సిలర్ రవి, డైరెక్టర్లు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

సుల్తానాబాద్: పట్టణంలోని సబ్ స్టేషన్లలో విద్యుత్ మరమ్మతు ఉన్నందున శనివారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ట్రాన్స్‌కో ఏఈ రంగు శంకరయ్య తెలిపారు.

కమాన్‌పూర్ మండలంలో..

కమాన్‌పూర్: మండల కేంద్రంలో విద్యుత్ మరమ్మతు పనుల దృష్ట్యా శనివారం మండలంలో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ రాజేంద్రకుమార్ తెలిపారు.

పని ప్రదేశాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

సుల్తానాబాద్‌రూరల్: పని ప్రదేశాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్సై శ్రావణ్‌కుమార్ సూచించారు. సుల్తానాబాద్ మండలంలోని రైస్‌మిల్లులు, బ్యాంక్‌లు, గురుకుల పాఠశాలలు, అసోసియేషన్లను శుక్రవారం ఎస్సై తనిఖీ చేశారు. అనంతరం పని ప్రదేశాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను పరిశీలించారు. గురుకుల పాఠశాలలో గంజాయి, సైబర్ క్రైమ్‌పై అవగాహన కల్పించారు.


కుక్కల బెడదను నివారించండి

కోల్‌సిటీ: రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌లో వీధికుక్కల బెడదను నివారించడానికి చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) జె.అరుణశ్రీకి కార్పొరేటర్లు బాలరాజ్‌కుమార్, కన్నూరి సతీశ్‌కుమార్, నాయకులు పాతిపెల్లి ఎల్లయ్య, పొన్నం లక్ష్మణ్‌గౌడ్ వినతిపత్రం అందజేశారు. శుక్రవారం బల్దియా కార్యాలయానికి వచ్చిన అదనపు కలెక్టర్‌ను కలిసిన కార్పొరేటర్లు కుక్కల బెడదతీవ్రతను అరికట్టాలని కోరారు. స్పందించిన అదనపు కలెక్టర్ చర్యలు తీసుకుంటామని తెలిపారు.

మున్సిపల్ కమిషనర్‌కు వినతి..

నగరంలో విచ్చలవిడిగా పెరిగిన వీధికుక్కల బెడద నుంచి ప్రజలను రక్షించాలని వీహెచ్‌ఆర్ ఫౌండేషన్ రామగుండం ఇన్‌చార్జి సిగిరి రాము డిమాండ్ చేశారు. శుక్రవారం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సీహెచ్.శ్రీకాంత్‌కు వినతిపత్రం సమర్పించారు. బొల్లం మధుబాబు, బొడిగె శ్రీనివాస్‌గౌడ్, కాసర్ల రవీంద్రచారి, సిగిరి తిరుపతి, బొడ్డుపల్లి రమేశ్ పాల్గొన్నారు.

సింగరేణి అధికారులతో ఆర్డీవో సమావేశం



మాట్లాడుతున్న ఆర్డీవో హనుమా నాయక్

మంథని: రామగిరి మండలం లద్నాపూర్ ఆర్ అండ్ఆర్ కమిటీ సభ్యులు, సింగరేణి అధికారులతో శుక్రవారం మంథనిలోని ఆర్డీవో కార్యాలయంలో రెవెన్యూ డివిజనల్ అధికారి హనుమా నాయక్ సమావేశమయ్యారు. లద్నాపూర్‌లోని పోచమ్మ దేవాలయం తరలింపు, బ్లాస్టింగ్ ప్రభావిత ప్రాంతం పరిధిలో ఉన్నందున నిర్వాసితుల ఇళ్లు చేయించే విషయంపై చర్చించారు. అలాగే పన్నూర్, రత్నాపూర్ ఆర్అండ్ఆర్ కాలనీలో మౌలిక వసతుల ఏర్పాటుపై చర్చించారు. సింగరేణి అధికారులు రఘుపతి, లక్ష్మీనారాయణ, రాజేందర్, ఐలయ్య, కోల శ్రీనివాస్ ఉన్నారు.

ముగిసిన ఏఐటీయూసీ రిలే దీక్షలు

గోదావరిఖని: బొగ్గు బ్లాకుల ప్రయివేటీకరణకు వ్యతిరేకిస్తూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించిన రిలేదీక్షలు శుక్రవారంతో ముగిశాయి. ఐదు రోజుల పాటు సింగరేణి వ్యాప్తంగా ఉన్న జీఎం కార్యాలయాల ఎదుట రిలేదీక్షలు నిర్వహించి ఆందోళన చేపట్టారు. ఆర్జీ–1 ఏరియాలో జీఎం కార్యాలయం వద్ద రిలే దీక్ష చేపట్టారు. బొగ్గు బ్లాకులను సింగరేణికి కేటాయించకపోతే ఉద్యమాలు నిర్వహించి సింగరేణిలో సమ్మె నిర్వహిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, ఎంఎగౌస్, మద్దెల దినేశ్, రేణికుంట్ల ప్రీతం, ఆసాల రమ, బోడకుంట కనకయ్య, పడాల కనకరాజు, చేరాలు, మైసయ్య, రామస్వామి, రమేశ్‌కుమార్ పాల్గొన్నారు.

ఆర్జీ–2 జీఎం కార్యాలయం ఎదుట ధర్నా

గోదావరిఖని: బొగ్గు బ్లాకుల ప్రయివేటీకరణను



ధర్నా నిర్వహిస్తున్న ఏఐటీయూసీ నాయకులు

వ్యతిరేకిస్తూ ఆర్జీ–2 జీఎం కార్యాలయం ఎదుట ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. యూనియన్ నిర్ణయం మేరకు ఐదు రోజుల పాటు రిలేదీక్షలు చేపట్టారు. చివరిరోజు జీఎం కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి పర్సనల్ డీజీఎంకు వినతిపత్రం అందజేశారు. నాయకులు ఎల్.ప్రకాశ్, రాజారత్నం, జీగురు రవీందర్, అన్నారావు, శ్యాంసన్, గంధం సాంబశివరావు, బొట్ల సంపత్, ఇల్లుటూరి పుల్లయ్య పాల్గొన్నారు.

బొగ్గు నాణ్యత ప్రమాణాలు పాటించాలి

గోదావరిఖని: సింగరేణి సంస్థ రామగుండం డివిజన్–1 పరిధిలోని సీఎస్పీని ఈఅండ్ఎం డైరెక్టర్ డి.సత్యనారాయణరావు శుక్రవారం సందర్శించారు. సీఎస్పీలోని ఫ్లాగ్‌ఫీడర్, మెరిట్‌బంకర్, క్రషర్, వాటర్ స్ప్రేయింగ్, కన్వేయర్ బెల్ట్‌సిస్టం బొగ్గు లోడింగ్ తదితర ప్రదేశాలను పరిశీలించారు. బొగ్గు లోడింగ్ సమయంతో పాటు బొగ్గు నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సూచించారు. డైరెక్టర్ వెంట జీఎం చింతల శ్రీనివాస్, ఏరియా ఇంజినీర్ వెంకటేశ్వర్‌రావు, సీఎస్పీ ఎస్ఈ శ్రీనివాస్ ఉన్నారు.



సీఎస్పీ సందర్శనలో డైరెక్టర్ ఈఅండ్ఎం సత్యనారాయణరావు

పెట్రోల్ బాటిల్‌తో సింగరేణి కుటుంబం నిరసన

- ప్రాణాలు పోయినా క్వార్టర్లు ఖాళీ చేయబోమని ప్రతిన

గోదావరిఖని: రోడ్డు విస్తరణ పేరిట క్వార్టర్లను అన్యాయంగా తొలగిస్తున్నారని, ఖాళీ చేయని క్వార్టర్లకు విద్యుత్ కనెక్షన్ తొలగిస్తూ బెదిరిస్తున్నారని సింగరేణి కార్మికుడు ఆరోపించాడు. శుక్రవారం స్థానిక శివాజీనగర్‌లో రోడ్డు పక్కన ఉన్న క్వార్టర్లను ఖాళీ చేయాలని కోరుతూ కొంతకాలంగా సింగరేణి యాజమాన్యం నోటీసులు జారీ చేస్తూ వస్తోంది. ఖాళీచేసిన వారికి వేరే ప్రాంతంలో క్వార్టర్లు కేటాయిస్తామని చెబుతోంది. అయినా కొందరు క్వార్టర్లు ఖాళీ చేయకపోవడంతో విద్యుత్, నల్లా కనెక్షన్లు తొలగిస్తోంది. ఇందులో భాగంగా శుక్రవారం 12క్వార్టర్ల విద్యుత్ కనెక్షన్ తొలగించింది. 101వ నంబరు క్వార్టర్‌లో నివాసముంటున్న కార్మికుడు విద్యుత్ కనెక్షన్ తొలగించడానికి వచ్చిన వారిని అడ్డుకుని ఆందోళనకు దిగాడు. తన తండ్రి సింగరేణిలో ఉద్యోగం చేస్తున్నాడని, ఆరు నెలలుగా



పెట్రోల్ బాటిల్‌తో ఆందోళన చేస్తున్న కార్మికుడి కుమారుడు

అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాడని తెలిపాడు. విద్యుత్ కనెక్షన్ తొలగించవద్దని కోరాడు. అయినా కనెక్షన్ తొలగించడంతో పెట్రోల్ బాటిల్‌తో ఆందోళనకు దిగాడు. కావాలనే యాజమాన్యం ఇబ్బందులకు గురిచేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశాడు. క్వార్టర్లను ఖాళీచేసేందుకు అంగీకరించబోమని స్పష్టం చేశాడు. పోలీసులు వచ్చి బాధితుడిని సముదాయించి పక్కకు పంపించి వేశారు.

రైల్వేస్టేషన్ అభివృద్ధి పనుల పరిశీలన

- ఆకస్మికంగా పర్యటించిన డీఆర్ఎం

రామగుండం: దక్షిణమధ్య రైల్వేలోని సికింద్రాబాద్ డివిజనల్ రైల్వే మేనేజర్ భరతేశ్ శుక్రవారం రామగుండం రైల్వేస్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించారు. ప్రత్యేక రైలులో రైల్వేస్టేషన్ చేరుకున్న ఆయన.. అమృత్ భారత్‌లో భాగంగా చేపట్టిన అభివృద్ధి పనులను క్షేత్రయిలో పరిశీలన చేశారు. ఓ వైపు అభివృద్ధి పనులు కొనసాగుతున్నప్పటికీ ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా రైల్వే క్వార్టర్ల స్థితిగతులు, తాగునీటి సమస్య, అంతర్గత రహదారులు తదితర అంశాలపై ఆయన చర్చించారు. కాగా రామగుండంలో నవజీవన్, స్వర్ణజయంతి, హిసార్, జైపూర్, గరీబ్‌రథ్, మిలీనియం, గోవా, కోయంబత్తూర్,



రైళ్లను ఆపాలని విన్నవిస్తున్న శ్రీనివాస్

యశ్వంత్‌పూర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు హాల్టింగ్ సౌకర్యం కల్పించాలని ప్రజా సంబంధాల మాజీ ప్రతినిధి అనుమాస శ్రీనివాస్ డీఆర్ఎంకు వినతిపత్రం అందజేశారు. రైల్వే ఉద్యోగుల సమస్యలపై మజ్దూర్ యూనియన్ ప్రతినిధులు మెట్ట రామారావు, వీరన్న తదితరులు మరో వినతిపత్రం సమర్పించారు. డీఆర్ఎం పర్యటనకు రైల్వే సీఐ బుర్ర సురేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.


8 మంది ఎస్సైల బదిలీ

గోదావరిఖని: రామగుండం పోలీస్ కమిషనరేట్‌లోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల్లో 8మంది ఎస్సైలను బదిలీ చేస్తూ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. బదిలీ అయిన ఎస్సైల వివరాలు..

పేరు	ప్రస్తుత స్థానం	బదిలీ స్థానం
కె.సతీశ్	రామగుండం	ఎన్టీపీసీ
టి.ఉదయ్‌కిరణ్	ఎన్టీపీసీ	వీఆర్, రామగుండం
బి.సమ్మయ్య	జీడీకే–1టౌన్	రామగుండం
ఎల్.భూమేశ్	వీఆర్	జీడీకే–1టౌన్
బి.సౌజన్య	జీడీకే–1టౌన్	బెల్లంపల్లి
ఎం.ప్రశాంత్	బెల్లంపల్లి	జీడీకే–1టౌన్
కె.నరేశ్	చింతలమనేపల్లి	వీఆర్, రామగుండం
ప్రభాష్‌చంద్ర	తాండూర్	వీఆర్, ఆసిఫాబాద్

బొగ్గు బ్లాకులను సింగరేణికి కేటాయించాలి

రామగిరి: కేంద్ర ప్రభుత్వం బొగ్గు బ్లాకుల వేలం ఆపాలని, సింగరేణి సంస్థకే నేరుగా బ్లాకులను కేటాయించాలని సీపీఐ మంథని నియోజకవర్గ సెక్రటరీ గోవర్ధన్ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం బొగ్గు బ్లాకుల వేలాన్ని రద్దు చేయాలని ఆర్జీ–3 డివిజన్‌లోని జీఎం కార్యాలయం ఎదుట ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ ఎం.ఆర్‌సీ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఐదోరోజు రిలే నిరాహార దీక్షలో శుక్రవారం పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం బొగ్గు బ్లాకుల వేలం రద్దు చేయక



మాట్లాడుతున్న గోవర్ధన్

పోతే సింగరేణి పరిరక్షణకు ఏఐటీయూసీ అధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. సెంట్రల్ సెక్రటరీ జూపాక రాంచందర్, పిట్ సెక్రటరీలు గంగాధర్, వెంకటస్వామి, మల్లేశ్, కె.రాజయ్య, రాజేందర్, శ్రీనివాస్, సంపత్ పాల్గొన్నారు.